NARAYANA
SPECIALITY HOSPITAL

# వైద్య నారాయణం

ఆరోగ్య సమాచార స్రవంతి / చీఫ్ పేట్రన్ డా॥ పి. సింధూర / సంపుటి : 06 / సంచిక : 5 / డిసెంబర్ - 2018 / అసోసియేట్ ఎడిటర్ : సి.హెచ్. భాస్కర్ రెడ్డి / వెల : అమూల్యం





## పేద ప్రజలకు అండగా సగటు మనిషికి తోడుగా నారాయణ "ప్రజా వైద్య సేవా పథకం"

పేద ప్రజలకు అండగా, సగటు మనిషికి తోడుగా అనే నినాదంతో "నారాయణ ప్రజా వైద్య సేవా పథకం" ను నారాయణ హాస్పిటల్ వారు ప్రారంభించారు. ఈ పథకం యొక్క



ముఖ్య ఉద్దేశం సామాన్యుడికి కూడా అందుబాటులో ఆరోగ్య సేవను అందించేందుకు పట్టణ వాసుల ముంగిట్లో, పల్లె వాసుల గడపలో నారాయణ ప్రజా వైద్య సేవా పథకం ద్వారా నెల్లూరు కార్పొరేషన్ పరిధిలోని 54 డివిజన్లలో ప్రతిరోజు రెండు ప్రాంతాలలో ఉచిత స్పెషాలిటీ వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి అనారోగ్య సమస్యలతో బాధపడే వారందరికీ ప్రాథమిక వైద్య సేవలు, కొన్ని రకాల వైద్య పరీక్షలు మరియు అందుబాటులో ఉన్న మందులు ఈ శిబిరాలలో ఉచితంగా అందిస్తారు. ఈ శిబిరం ద్వారా ఎవరికైనా ప్రత్యేక పరీక్షలు గానీ, చికిత్సలు గానీ అవసరమైనచో "నారాయణ ఆరోగ్య రథం" ద్వారా నారాయణ హాస్పిటల్‌కు తరలించి, అక్కడ స్పెషలిస్టుల పర్యవేక్షణలో ఉచిత వైద్య చికిత్సలు అందించి, తిరిగి మరలా తమతమ ప్రాంతాలకు తరలించడం జరుగుతుంది.

ప్రతి రోజు రెండు ప్రాంతాలలో జరిగే శిబిరంలో ప్రతి రోజు ఇద్దరు స్పెషలిస్టు డాక్టర్లు షుగర్ నిర్ధారణ పరీక్ష, బీపి మరియు గుండె పరీక్ష (ECG) వంటివి అందుబాటులో ఉంటాయి. 5వ తేదిన మొదటి శిబిరంగా స్థానిక A.C నగర్ లోని సరస్వతి నగర్ లో గల నారాయణ పట్టణ ఆరోగ్య కేంద్రం నందు

మిగత 2లో...

### సామాన్యుడికి కూడా అందుబాటులో...



ప్రజా ఆరోగ్య భద్రతకు నారాయణ హాస్పిటల్ ఎప్పుడూ కృషి చేస్తుంది, గత ఐదు సంవత్స రాలుగా "నారాయణ ఆరోగ్యమస్తు పథకం" ద్వారా నెల్లూరుజిల్లా తోపాటు పరిసర జిల్లాల ప్రజలకు కూడా నారాయణ జనరల్ హాస్పిటల్ నందు ఉచిత వైద్య సేవలను అందిస్తున్నాము. అలాగే అమ్మతనానికి కమ్మనైన పథకం "నారాయణ మాతృ సేవా పథకం" ద్వారా ఇప్పటికే 12 వేలకు పైగా కాన్పులు ఉచితంగా చేయడం జరిగింది. ఇప్పుడు నెల్లూరు నగరంలోని 54 డివిజన్లలో, పేద ప్రజలు నివసించే ప్రాంతాలలో స్పెషాలిటీ వైద్య సేవలు ఉచితంగా అందించే ఉద్దేశంతో ప్రతి రోజు రెండు ఉచిత వైద్య శిబిరాలను మరియు నారాయణ ఆరోగ్య రథం ద్వారా మరో రెండు ప్రాంతాల నుంచి వ్యాధిగ్రస్తులను నారాయణ హాస్పిటల్‌కు తరలించి ఉచిత వైద్య సేవలు అందించే దిశగా మేము ఈ పథకాన్ని మా ఎగ్జికూటివ్ డైరెక్టర్ పునీత్ గారు, మరియు మా మేనేజింగ్ డైరెక్టర్ డా॥ పి.సింధూర గారి సహకారంతో అమలు చేస్తున్నాము. పేద ప్రజలు అందరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకుని ఆరోగ్యంగా జీవించాలని మనసారా కోరుకుంటున్నాను.

**డా॥ ఎస్. సతీష్**
**సీఈవో**
**నారాయణ హాస్పిటల్**

### సేవా సంస్థలూ సహకరించాలి...



ఇప్పటికే నారాయణ మాతృసేవా పథకం ద్వారా వేల సంఖ్యలో ఉచితంగా కాన్పులు నిర్వహిస్తూ, తల్లితోపాటు బిడ్డలను కూడా సంరక్షించుకుంటూ పేద ప్రజల కళ్లల్లో ఆరోగ్య వెలుతురులు నింపుతున్న డా॥ పొంగూరు నారాయణ గారి సేవాభావం మరింత ముందుకు సాగింది. అందులో భాగమే ఈ "నారాయణ ప్రజా వైద్యసేవా పథకం" చక్కటి ప్రణాళికతో పకడ్బందీగా ఉన్న ఈ పథకం ద్వారా ప్రజలకు వ్యాధుల పట్ల అవగాహన పెరిగి, చికిత్స పొందేందుకు ఎంతో దోహదపడు తుంది. ఇందుకు సహకరిస్తున్న పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ వారికి, స్థానిక నాయకులకు, ధన్యవాదాలు తెలుపుతూ స్వచ్ఛంద సేవా సంస్థలు కూడా వారి సహకారాన్ని అందించాలని కోరుకుంటున్నాను.

**డా॥ వై.వి ప్రభాకర్,** మెడికల్ అడ్మినిస్ట్రేటర్
నారాయణ హాస్పిటల్

### ఆరోగ్య పరిరక్షణలో మీ పాత్ర హర్షణీయం...

పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ద్వారా పేదరిక నిర్మూలన కోసం అనేక కార్యక్రమాలు చేస్తున్నాం. అయితే వారి ఆరోగ్య పరిరక్షణ విషయంలో ఉచితంగా వైద్య సేవలు అందించేందుకు నారాయణ హాస్పిటల్ వారు ముందుకు రావడం అభినందనీయం. ఏ ఒక్క ప్రాంతంలోనో కాకుండా, పేదవారు నివసిస్తున్న అన్ని ప్రాంతాలలో ఈ ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం, ఉచితంగా పరీక్షలు చేయడం, ఉచితంగా మందులు కూడా ఇవ్వడం హర్షిణీయం. ఈ సందర్భంగా ఈ "నారాయణ ప్రజా వైద్య సేవా పథకం" ను అమలు చేస్తున్న నారాయణ హాస్పిటల్ యాజమాన్యానికి నా అభినందనలు.

**బి. చిరంజీవి,** మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్
నెల్లూరు జిల్లా

## సాంస్కృతిక విభాగాలే కాదు క్రీడలలోనూ... నారాయణ విద్యాసంస్థలే పట్టుకొమ్మలు




నాయకత్వ లక్షణాలకు, మానసిక ధృఢత్వానికి ఆలోచనలు ఒకరినొకరు పంచుకునేందుకు క్రీడా ప్రాంగణం చక్కని వేదికని డా॥ ఎన్టీఆర్ వైద్య విశ్వవిద్యాలయ వైస్‌ఛాన్సలర్ డా॥ సి.వి రావు గారు అన్నారు...

మిగత 2లో...

2వ పేజీలో... నారాయణ విద్యాసంస్థలే పట్టుకొమ్మలు
3వ పేజీలో... తెలుసుకుందాం... స్పందన
4వ పేజీలో... స్పందన శస్త్ర విజయం
5వ పేజీలో... ప్రశ్నా - సమాధానం హలో డాక్టర్
6వ పేజీలో... కొత్తబలగం సంక్షిప్త సమాచారం

1వ పేజీ తరువాయి...

# సాంస్కృతిక విభాగాలే కాదు క్రీడలలోనూ... నారాయణ విద్యాసంస్థలే పట్టుకొమ్మలు










డా॥ ఎన్టీఆర్ వైద్య విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో నారాయణ దంత వైద్య కళాశాల పర్యవేక్షణలో మెడికల్ కళాశాల క్రీడా ప్రాంగణంలో ప్రారంభమైన 22వ విశ్వవిద్యాలయ వైద్య, దంత వైద్య కళాశాలల పురుషుల క్రీడా పోటీలకు ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణా రాష్ట్రాలోని 38 మెడికల్ మరియు డెంటల్ కళాలలనుండి విచ్చేసిన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ జీవితమంటే విద్య ఒకటే కాదని, అందులో సమాజానికి మనవంతు సహకారం మరియు సమాజం పట్ల బాధ్యతగా వ్యవహరించాలని, సాంస్కృతికంగా తమ ఆలోచనలను పెంపొందించుకోవాలని, క్రీడల పట్ల అత్యంత ఆసక్తి కనబరచాలని, ఏదైనా ఒక క్రీడ పట్ల ఇష్టం పెంచుకుని అందులో ఉన్నతంగా రాణించాలని, తనకు ఇష్టమైన రంగంలో ఉన్నతంగా ఎదిగినపుడే ఆ జీవితం పరిపూర్ణంగా ఉంటుందని అన్నారు. క్రికెట్ వేరు మరియు అథ్లెటిక్స్ వేరు అంటూ వాటి మధ్య సారూప్యాన్ని తెలియజేశారు. అలాగే నారాయణ విద్యాసంస్థల ఆధ్వర్యంలో గత సంవత్సరం జరిగిన క్రీడా పోటీలను ప్రశంసిస్తూ అలాగే ఇప్పుడు కూడా ఇంటర్ కాలేజియేట్ గేమ్స్ మీట్ జరపడం అభినందనీయమని, యాజమాన్యాన్ని అభినందిస్తూ ఉభయ రాష్ట్రాలనుంచి క్రీడా పోటీలకు విచ్చేసినటువంటి వైద్య, దంత విద్యార్థులను ఆయన అభినందించారు.

ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా హాజరయిన నారాయణ విద్యా సంస్థల మేనేజింగ్ డైరెక్టర్ డా॥ పి. సింధూర గారు మాట్లాడుతూ 2000 సంవత్సరంలో ప్రారంభించిన ఈ వైద్య విద్యాసంస్థల్లో క్రీడలకు చాలా ప్రాముఖ్యం ఇస్తున్నామని అంటూ గత 40 సంవత్సరాల క్రితం ప్రారంభమైన నారాయణ కోచింగ్ సెంటర్ అంచెలంచెలుగా ఎదుగుతూ వరుసగా మెడికల్, డెంటల్ కళాశాలలు స్థాపించి కేజీ టూ పీజీ విద్యాభోధన చేస్తూ దేశ వ్యాప్తంగా నాలుగు లక్షలకు పైగా విద్యార్థులను కలిగి, నలభై వేల మంది ఉద్యోగులను కలిగి అటు విద్యలోనూ, ఇటు క్రీడలలోనూ దేశంలోనే ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుందని అన్నారు. గతం లో జరిగిన క్రీడా పోటీలకు ముఖ్య అతిధిగా భారత క్రికెట్ మాజీ కెప్టెన్ శ్రీ కృష్ణమాచార్య శ్రీకాంత్ గారు విచ్చేయడం జరిగిందని, క్రీడల పట్ల వారు ఇచ్చిన సందేశానికి మేము ఉత్తేజితులమై ఇంకా మరెన్నో క్రీడా పోటీలు ఈ ప్రాంగణంలో నిర్వహిస్తామని ఈ సందర్భంగా ఆమె తెలిపారు. ఈ క్రీడల వల్ల సమిష్టిగా పనిచేయడం, నాయకత్వ లక్షణాలు, మానసిక ధృఢత్వం పెరుగుతుందని అంటూ ప్రస్తుతం జరుగుతున్న ఈ క్రీడలు మీ జీవితంలో ఒక ఒక తీపి జ్ఞాపకంగా మిగులుతాయని, పోటీలకు విచ్చేసిన క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమానికి గౌరవ అతిధిగా విచ్చేసిన డా॥ కోన వంశీకృష్ణ ఐ.పి.యస్. గారు మాట్లాడుతూ 2007వ సంవత్సరం నేను ఇదే నారాయణ దంత వైద్య కళాశాలలో బీడిఎస్ విద్యార్థిగా అభ్యసించానని, అప్పుడు క్రీడా ప్రాంగణం లో ఎక్కువ సమయం గడిపేవాడినని, అప్పటికి, ఇప్పటికీ పోలిక చూస్తే విద్యాసంస్థలు ఎంతో ఉన్నతి సాధించాయని, ఇదంతా చూస్తుంటే మాటలు రావడం లేదంటూ, చిన్నప్పటి నుంచి నాకు క్రీడలంటే ఇష్టమని, బ్యాడ్మింటన్ అంటే చాలా ఇష్టమని కళాశాల స్థాయిలో నిర్వహించే ప్రతి క్రీడా పోటీలో నేను పాల్గొనేవాడినని, ఇదే క్రీడా ప్రాంగణంలో ఫుట్‌బాల్ మరియు క్రికెట్ పోటీలలో పాల్గొన్నానని ఇప్పుడు ఇంటర్ కాలేజియేట్ గేమ్స్ మీట్ సందర్భంగా ఈ వేదిక మీద మాట్లాడటం చాలా సంతోషంగా ఉందని అన్నారు. మనం ప్రతి సబ్జెక్టు పై ఏ విధంగా శ్రద్ధ తీసుకుంటామో అలాగే క్రీడలను కూడా ఒక సబ్జెక్టు గా భావించి క్రమం తప్పకుండా సాధన చేయటం చాలా ముఖ్యమని అప్పుడే మీరు శారీరకంగా, మానసికంగా కూడా ధృఢంగా మారుతారని అంటూ క్రీడలకు విచ్చేసిన అందరికి శుభాబినందనలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో డా॥ ఎన్టీఆర్ వైద్య విశ్వవిద్యాలయం స్పోర్ట్స్ సెక్రెటరీ త్రిమూర్తి గారు, నారాయణ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డా॥ జి. వీరనాగిరెడ్డి గారు, కో-ఆర్డినేటర్ డా॥ సర్వేపల్లి విజయ్ కుమార్ గారు, సీఈవో డా॥ ఎస్. సతీష్ కుమార్ గారు, మెడికల్ అడ్మినిస్ట్రేటర్ డా॥ ప్రభాకర్ గారు, డైరెక్టర్ డా॥ జి. సుబ్రమణ్యం గారు, నారాయణ దంత వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా॥ అజయ్ రెజినాల్డ్ గారు, అకడమిక్ డీన్ డా॥ ఎన్. శివకుమార్ గారు, ఫిజికల్ డైరెక్టర్ సెల్వి బాబు గారు తదితరులు పాల్గొన్నారు.

మొదటి పేజి తరువాయి...

# ప్రజా వైద్య సేవాపథకం

ప్రారంభమైనది. ఈ శిబిరాన్ని నగర మాజీ శాసన సభ్యులు శ్రీ ముంగమూరు శ్రీధర్ కృష్ణారెడ్డి గారు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నారాయణ ప్రజా వైద్య సేవా పథకం పేదలకు ఒక వరం అని, ప్రతి



పేదవాని ముంగిటకు వైద్య సేవలు చేరేలా రాష్ట్ర పురపాలక శాఖామాత్యులు డా॥ పొంగూరు నారాయణ గారు కృషి చేస్తున్నారని తెలియజేశారు. ఈ పథకాన్ని వినియోగించుకుని ప్రతి ఒక్కరూ ఆరోగ్యవంతులు కావాలని ఆయన కోరారు. అందరూ ఆరోగ్యవంతులుగా ఉండాలనే ఆశయంతో ఈ పథకాన్ని ప్రారంభించారని, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడేవారు, మరియు సీజనల్ వ్యాధులతో బాధపడేవారికి ఈ శిబిరం ఒక గొప్పి వరం అని తెలియజేశారు.

కార్పొరేటర్ ఉచ్చి భువనేశ్వర ప్రసాద్ మాట్లాడుతూ ఈ గొప్పి వైద్య పథకం మొదటగా తమ ప్రాంతంలో ప్రారంభించినందుకు నారాయణ హాస్పిటల్ వారికి ప్రత్యేక ధన్యవాదములు అని, ప్రతి డివిజన్‌లోనూ 15 రోజులకు ఒకసారి వివిధ విభాగాలలో నైపుణ్యత కలిగిన డాక్టర్లచేత వైద్య సలహాలు అందించడం అభినందనీయమని అన్నారు. ఎంతో మందికి ఆర్థిక స్థితి బాగలేక వైద్యం చేయించుకోలేనటువంటి వారికి ఈ నారాయణ ప్రజా వైద్య సేవా పథకం ఓ చక్కటి వరం అని ఆయన తెలిపారు.

జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు ముప్పాళ్ల విజేత మాట్లాడుతూ జోరు వానలో కూడా ఈ నారాయణ ప్రజా వైద్య సేవా పథకం ద్వారా ప్రారంభించబడిన ఈ శిబిరానికి అనూహ్య స్పందన రావడం మరీ ముఖ్యంగా అధిక సంఖ్యలో మహిళలు, చిన్నపిల్లలు పాల్గొనడం సంతోషదాయకమన్నారు. గౌరవ మంత్రివర్యులు ఎంతో ఉదారంతో మరో గొప్ప వైద్య పథకాన్ని నెల్లూరు ప్రజలకు అందించారని కొనియాడారు. ఇప్పటికే నారాయణ మాతృసేవా పథకం ద్వారా వేల సంఖ్యలో ఉచితంగా కాన్పులు నిర్వహిస్తూ, తల్లితోపాటు బిడ్డలను కూడా సంరక్షించుకుంటూ పేద ప్రజల కళ్లల్లో ఆరోగ్య వెలుతురులు నింపుతున్న డా॥ పొంగూరు నారాయణ గారి సేవాభావం అనిర్వచనీయమన్నారు. ఈ శిబిరంలో నారాయణ హాస్పిటల్ AGM చౌకచెర్ల భాస్కర్‌రెడ్డి, మార్కెటింగ్ హెడ్ కె. సత్యనారాయణ, పల్మనాలజిస్ట్ డా॥ ప్రేమ్‌దీప్ మరియు డా॥ భాస్కర్, డా॥ సాగర్, డా॥ బబిత మరియు నర్సింగ్, పారామెడికల్ సిబ్బంది, 11వ వార్డు ఇన్‌ఛార్జి వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం రోగులకు ఉచితంగా మందులను ముంగమూరు శ్రీధర్ కృష్ణారెడ్డి గారు అందించారు.

## కీళ్ళు, ఎముకల సంబంధిత ఉచిత వైద్య శిబిరానికి

# అపూర్వ స్పందన

కనిగిరి షిరిడి సాయిబాబా దేవస్థానం వారి సహ కారంతో నెల్లూరు నారాయణ హాస్పి టల్ ఆధ్వర్యంలో బుధవారం సాయిబాబా కళ్యాణ మండపంలో నిర్వహించిన ఉచిత



కీళ్లు, ఎముకలు, వంటి రోగాలకు సంబంధించి జరిగిన వైద్య శిబిరంలో 215 మంది రోగులు పరీక్షలు చేయించుకున్నారు. ఉదయం 10 గం॥ నుండి జరిగిన ఈ వైద్య శిబిరంలో నెల్లూరు నారాయణ హాస్పిటల్స్ కీళ్ళ మరియు ఎముకల వ్యాధుల చికిత్సా విభాగాధిపతి ప్రొఫెసర్ డా॥ బిజురవీంద్రన్, డా॥ రామచంద్రా రెడ్డిలు రోగులకు ఎముకలకు సంబంధించిన అన్ని రకాల పరీక్షలు నిర్వహించి వారికి తగు సూచనలు చేశారు. ఆపరే షన్‌లు అవరస మైన వారిని నెల్లూరులోని నారాయణ హాస్పి టల్‌కు రావల్సిందిగా కోరారు. అక్కడ తదుపరి వైద్య పరీక్షలు చేస్తామని అన్నారు. ఆపరేషన్‌లు అవసరమైన పేద వారికి ఉచితంగా ఆపరేషన్‌లు



చేస్తామని తెలిపారు. ఈ వైద్య శిబిరంలో హాస్పిటల్ మార్కెటింగ్ హెడ్ కె. సత్యనారాయణ మరియు మల్లిఖార్జున్, సుబ్రమణ్యంలు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని అధ్యక్ష కార్యదర్శులు దేవకి సుబ్రమణ్యం, పెన్నా వెంకటేశ్వర్లు, ఏసి చెంచులు, ఈర్ల గురవయ్య, పల్లా మాలకొండయ్య, మహిళా సంఘం పర్యవేక్షించారు. అనంతరం డాక్టర్లను ఘనంగా సన్మానించారు.

# ఊపిరితిత్తుల్లో రక్తపోటు

తెలుసుకుందాం..!





డా॥ పి. జ్యోతి
శ్వాసకోశ వ్యాధుల చికిత్సా విభాగం
నారాయణ హాస్పిటల్

## ప్లాస్టిక్ పువ్వులు - ఆర్టిఫిషియల్ నవ్వులు చూడటానికి మాత్రమే బాగుంటాయి.

**అందుకే**
గుండెల నిండా, మనసారా నవ్వుకుందాం ఆయుః ప్రమాణాన్ని పెంచుకుందాం.

**అందుకే**
ప్రాణవాయువునిచ్చే "మొక్కల్ని" విధిగా పెంచుదాం, పురోభివృద్ధిలో, పుర అభివృద్ధిలో కూడా మరో అడుగు ముందుకు వేద్దాం.

"రక్తపోటు" అనగానే మనకు సాధారణంగా "గుండె" గుర్తుకు వస్తుంది. వ్యవహారిక భాషలో హైబీపి లేదా హైపర్ టెన్షన్ అనే స్థితిలో గుండె నుండి రక్తాన్ని సరఫరా చేసే నాళాల్లో ఒత్తిడి పెరిగి అది కేవలం గుండెనే కాదు మెదడు, కిడ్నీలు వంటి అవయవాలతోపాటు కంటిలోని రక్తనాళాలను ఇంకా చేతులు, కాళ్లలో ఉండే రక్తనాళాలను కూడా దెబ్బతీస్తుంది. ప్రత్యేకించి గుండె నుండి ఊపిరితిత్తులకు రక్తాన్ని సరఫరా చేసే రక్తనాళాల్లో మామూలు కంటే ఎక్కువ రక్తం సరఫరా అవ్వడం, తద్వారా పెరిగే రక్తపోటునే పల్మనరీ ఆర్టీరియల్ హైపర్‌టెన్షన్ (PAH) అంటారు. ఊపిరితిత్తుల్లో ఉండాల్సిన సాధారణ రక్తపోటు స్థాయి 10-25 మిల్లీల మెర్క్యూరీ. మామూలు స్థాయి రక్త సరఫరా కంటే 2-3 రెట్లు ఎక్కువ రక్తం సరఫరా అయినా ఊపిరితిత్తులు కొంతకాలం తట్టుకోగలవు. అంత కంటే ఎక్కువయితే మాత్రం ఇబ్బంది మొదలవుతుంది. "ఊపిరి" అంటే ప్రాణం కాబట్టి ఊపిరిని (శ్వాసను) ఇబ్బంది పెట్టే ఈ రక్తపోటు ప్రాణాంతకమైనదని గుర్తించాలి.

ఈ సమస్య ఉత్పన్నానికి కారణాలను రెండు రకాలుగా విభజించవచ్చు. 1. గుండె సంబంధిత వ్యాధులు, 2. శ్వాసకోశ సంబంధిత వ్యాధులు మొదటగా గుండె సంబంధిత వ్యాధులు చూసినట్లయితే పుట్టుకతోనే బలహీనమైన పనితీరు గల గుండె ఉండటం, పుట్టుకతోనే ఏర్పడ్డ గుండె కవాట లోపాలు (ASD, VSD, PDA), రుమాటిక్ హార్ట్ డిసీజ్ వంటివి. శ్వాసకోశ సంబంధిత వ్యాధులు : అతిగా ధూమపానం చేసే వారిలో వచ్చే (COPD) అనే జబ్బు, ఊపిరితిత్తుల సంకోచవ్యాకోచాలని తగ్గించే ILD అనే జబ్బు, ఊపిరితిత్తుల రక్తనాళాల్లో రక్తం గడ్డ కట్టడం Pulmonary Thromboembolism అనే జబ్బు. నిద్రలో అతి గురక వల్ల శ్వాసకు ఆటంకాలేర్పరిచే Sleep Apnea Syndrome వంటి వ్యాధులని ఉదహరించవచ్చు. ఇవే కాకుండా కొన్ని రకాల మందులు దీర్ఘకాలికంగా వాడటం వలన, Systemic Sclerosis అనే కండరాలకు సంబంధించిన వ్యాధిలో, Sickle Cell Anaemia అనే రక్త హీనత జబ్బులో, కొన్ని కాలేయ సంబంధ వ్యాధుల్లో ఇంకా ఎత్తయిన ప్రదేశాలలో నివశించే వారిలో (High Altitude) అక్కడి వాతావరణంలో మామూలుతో పోలిస్తే ఆక్సిజన్ స్థాయి తగ్గి ఊపిరితిత్తులలోని రక్తనాళాలు సన్నబడి/గట్టిబడి రక్తపోటు సంభవిస్తుంది.

### ఈ వ్యాధిని ఏ లక్షణాలతో గుర్తించగలం ?

వ్యాధి మొదటి దశల్లో ఉన్నప్పుడు మెట్లు ఎక్కడం, ఎక్కువ దూరం నడవడం, కష్టమైన పనులు చేయడం వంటి సందర్భాలలో ఊపిరి తీసుకోవడం ఇబ్బందిగా ఉంటుంది, వ్యాధి తీవ్రత పెరిగిన కొద్దీ క్రమంగా రోజూవారి పనులు చేస్తున్నా ఆయాసం రావడం, ఛాతి బరువుగా ఉండుట, పొడిదగ్గు వంటి లక్షణాలను కలిగి ఉంటుంది. దీనిని సకాలంలో సరైన పరీక్షలతో నిర్ధారించలేకపోతే కుడివైపు గుండె పనితీరు దెబ్బతిని (RVF) కడుపులో, ఊపిరితిత్తులలో నీరు చేరడం, కాలేయం పెరిగిపోవడం, కాళ్లవాపులు వంటి క్లిష్టమైన సమస్యలు తలెత్తుతాయి. (Pulmonary Heart Disease)

### వ్యాధి నిర్ధారణకు ఉపయోగపడే కొన్ని పరీక్షలు :

ఛాతి ఎక్స్‌రే, సీటీ స్కాన్ (HRCT), లంగ్ బయాప్సీ ఇంకా గుండెకు సంబంధించిన ECG, 2D-Echo, పల్మనరీ యాంజియోగ్రామ్ (Pulmonary Angiogram) వంటివి.

### చికిత్సా విధానాలు :

మొదటగా మూల కారణాలను వెదికి సరిచేయడం, అంటే పుట్టుకతో వచ్చిన గుండె జబ్బులయితే శస్త్రచికిత్స ద్వారా నయం చేయడం, బీపీని తగ్గించే నీరు మాత్రలు వాడటం (Diuretics), రక్తనాళాల్లో రక్తపోటును నియంత్రించే మందులు (Vasodilators), ఊపిరితిత్తులు ఫెయిల్ అయ్యి ఆక్సిజన్ సరఫరా లోపించిన సందర్భాలలో అవసరాన్ని బట్టి మిగతా మందులతోపాటు ఇంటి వద్దనే ఆక్సిజన్ థెరపీ (LTOT), ముఖ్యంగా రాత్రివేళల్లో 12 నుంచి 15 గంటల పాటు అందించాలి. వ్యాధి మందులకు కూడా లొంగని తీవ్రమైన పరిస్థితుల్లో అవసరాన్ని బట్టి "గుండె - ఊపిరితిత్తుల మార్పిడి" (Heart-Lung Transplantation) వంటి శస్త్రచికిత్స అవసరమవుతుంది.

ఈ వ్యాధి ఏకారణంతో వచ్చిందో ప్రాథమిక దశల్లోనే గుర్తించి, జీవనశైలిలో మార్పులు చేసుకుని, సకాలంలో సరైన చికిత్స తీసుకోగలిగితే వ్యాధిని నయంచేసే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి.

## స్పందన...

## ఆరోగ్య సమస్య తీర్చారు... నాలో సంతోషాన్ని నింపారు

నా పేరు కె. రాజ్‌కుమార్ (31), మాది కర్ణాటకలోని బీదర్ జిల్లా, వృత్తిరీత్యా నేను డ్రైవర్‌ని, నాకు తరచూ తీవ్రమైన బాక్ పెయిన్ వస్తుండటం, కొద్ది సేపు పనిచేస్తేనే అలసటగా ఉండడం వంటి సమస్యలతో గుల్బర్గాలోని ఒక ప్రైవేటు హాస్పిటల్‌లో సంప్రదించాను. వారు అన్ని రకాల పరీక్షలు చేసి కిడ్నీలో రాళ్లు ఉన్నాయని తెలిపారు. ఆపరేషన్ చేసి కొన్ని రాళ్లను తీసేశారు, కొన్నిరాళ్లు వాటంతట అవే పడిపోతాయని తెలిపి మందులు సూచించి పంపారు. ఒక సంవత్సరం తరువాత మరలా నాకు అదే సమస్య మొదలయ్యింది. బెంగుళూరు, హైదరాబాద్ నగరాలలోని అనేక హాస్పిటల్స్ లో చూపించాను. ఎన్ని చోట్ల తిరిగినా చేసిన పరీక్షలే మళ్లీ మళ్లీ చేసి ఎడమ వైపు కిడ్నీ చెడిపోయిందని, దానిని తొలగించేందుకు ఆపరేషన్ అవసరమని, ఖర్చు లక్షల్లో ఉంటుందని తెలిపారు. నాకు అటు కర్ణాటకలోనూ, ఇటు తెలంగాణాలోనూ రెండు చోట్ల ఆరోగ్యశ్రీ కార్డు ద్వారా ఉచితంగా చేయించుకునే సదుపాయం ఉన్నప్పటికి, గతంలో నేను ఒకసారి ఆపరేషన్ చేయించుకున్నా కూడా మళ్లీ సమస్య వచ్చింది అనే ఉద్దేశంతో. ఈసారి ఒక మంచి ల్యాప్రోస్కోపిక్ సర్జన్ దగ్గర చేయించుకోవాలని నిర్ణయించుకున్నాను. ఈ విషయమై నేను అనేక మందిని విచారించగా నాకు లభించిన ఒకే ఒక్క పేరు డా॥ మల్లిఖార్జున రెడ్డి. గతంలో నా మిత్రుడొకరు నారాయణ హాస్పిటల్ లోని డా॥ మల్లిఖార్జున రెడ్డి గారి వద్ద ఇటువంటి సమస్యకు చికిత్స తీసుకున్నామని చాలా బాగా చూశారని నాకు చెప్పడంతో నారాయణ హాస్పిటల్ మా ప్రాంతానికి ఎంతో దూరం అయినప్పటికీ, ఇక్కడ మాకు ఆరోగ్యశ్రీ సదుపాయం లేకపోయినప్పటికీ, కేవలం మెరుగైన చికిత్స లభిస్తుందనే నమ్మకంతో ఇక్కడకి రావడం జరిగింది.

నారాయణ హాస్పిటల్ యూరాలజి విభాగంలోని డా॥ మల్లిఖార్జున రెడ్డి గారు నన్ను పరీక్షించి, గతంలో ఉన్న రిపోర్టుల ఆధారంగా అవసరమైన కొన్ని పరీక్షలు మాత్రమే చేసి ఎడమ వైపు కిడ్నీ పూర్తిగా చెడిపోయిందని, దానిని అలాగే వదిలేస్తే పక్క కిడ్నీకి కూడా ఆ ఇన్‌ఫెక్షన్ సోకే ప్రమాదం ఉందని, తొలగించడం మంచిదని మాకు తెలియజేయడంతో అందుకు మేము మా సమ్మతి తెలిపాము.

డా॥ మల్లిఖార్జున రెడ్డి గారు నాకు ల్యాప్రోస్కోపి కీ హోల్ సర్జరీ ఆపరేషన్‌ను విజయవంతంగా చేశారు. ఇప్పుడు నాకు ఎటువంటి నొప్పి లేదు. పూర్తి ఆరోగ్యంగా ఉన్నాను. ఇక్కడి నర్సులు, సిబ్బంది చేస్తున్న సేవలు చాలా బాగున్నాయి. ఇంతకు ముందు నేను చూపించు కున్న హాస్పిటల్స్‌లో ఎక్కడా ఇంత గొప్ప సేవలు నేను చూడలేదు. ఇక్కడికి వచ్చే ముందు మేము చాలా ఆందోళనతో వచ్చాము. కానీ ఇక్కడ వచ్చిన తరువాత డాక్టర్లు స్పందించిన తీరు, నర్సింగ్ సిబ్బంది అందించిన సేవలు, ఇక్కడి వసతులు, సదుపాయాలు మమ్మల్ని ఎంతగానో ఆకట్టుకున్నాయి.

కిడ్నీలో రాళ్ల సమస్యలతో బాధపడే ప్రతి ఒక్కరికి నేను చెప్పే మాట ఒక్కటే నిర్లక్ష్యం చేయకుండా నారాయణ హాస్పిటల్ లోని డా॥ మల్లిఖార్జున రెడ్డి గారిని సంప్రదించండి, మీ సమస్యకు ఖచ్చితమైన పరిష్కారం దొరుకుతుంది. ఇది నా అనుభవంతో చెబుతున్నాను.

మెరుగైన వైద్య సేవలు, సదుపాయాలు అందించి మా నమ్మకాన్ని నిలబెట్టిన నారాయణ హాస్పిటల్ యాజమాన్యానికి, నాకు ల్యాప్రోస్కోపి సర్జరీని విజయవంతం చేసిన డా॥ మల్లిఖార్జున రెడ్డి గారికి, నేను జీవితాంతం ఋణపడి ఉంటాను.



కె. రాజ్ కుమార్
మొబైల్: 9618077190

## శస్త్ర విజయం

### గుండె వైఫల్యాన్ని అధిగమించిన చిన్నారి

# చిన్నారికి చేకూరిన ఆరోగ్యం ఎదుగుదలకు లేదిక ఆటంకం



కడప నగరంలోని అల్మాస్‌పేట ప్రాంతానికి చెందిన యశ్విక (14నెలలు వయస్సు) కు తరచూ జలుబు, దగ్గు రావడంతోపాటు బరువు పెరగకపోవడంతో ఆ పాప తల్లిదండ్రులు కడప, చిత్తూరు, ఒంగోలు, నెల్లూరు జిల్లాలలోని వివిధ హాస్పిటల్స్ నందు చూపించారు. అక్కడి వైద్యులు పరీక్షలు నిర్వహించారు. గుండెలో పుపుసధమని యొక్క కవాటం తీవ్రంగా సన్నబడిందని తెలిపారు. పాప వయస్సు ఒక సంవత్సరం మాత్రమే కావడంతో వారు చికిత్స నిమిత్తం చెన్నై, లేదా హైదరాబాద్ నగరాలకు వెళ్లమని సలహా ఇచ్చారు. తమ బంధువుల ద్వారా నారాయణ హాస్పిటల్ గురించి తెలుసుకున్న దంపతులు ఆ చిన్నారిని నారాయణ హాస్పిటల్ లోని గుండె వ్యాధుల చికిత్సా విభాగంకు తీసుకుని వచ్చారు.

నారాయణ హాస్పిటల్ లోని ఇంటర్‌వెన్షనల్ కార్డియాలజిస్ట్ డా॥ కె.వెంకటశివకృష్ణ గారు ఆ పాపకు పరీక్షలు నిర్వహించి పుపుసధమని యొక్క కవాటం తీవ్రంగా సన్నబడిన కారణంగా పాప బరువు పెరగకపోవడం, తరచూ అనారోగ్యం కలగడం గుర్తించారు. అనంతరం PBPV (Percutaneous Balloon Pulmonary Volvotomy) అనే పద్ధతి ద్వారా గుండె చికిత్సను చేస్తే పాప తిరిగి సంపూర్ణ ఆరోగ్యవంతమవుతుందని తల్లిదండ్రులకు తెలియజేశారు. తల్లిదండ్రుల యొక్క సమ్మతి మేర విజయవంతంగా PBPV చికిత్సను పూర్తి చేశారు. చికిత్స అనంతరం సంపూర్ణ ఆరోగ్యంతోపాటు యశ్విక సాధారణ స్థితికి చేరుకుంది. ఈ సందర్భంగా గురువారం నారాయణ హాస్పిటల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డా॥ కె.వెంకటశివకృష్ణ మాట్లాడుతూ, చిన్న పిల్లలలో ఇది చాలా అరుదుగా వచ్చే వ్యాధి అని, యశ్విక తల్లిదండ్రులు సరైన సమయంలో హాస్పిటల్‌కు రావడం వలన పాపకు గుండె లోని పుపుసధమని యొక్క కవాటంను సాధారణ స్థితికి తీసుకొచ్చే చికిత్సను చేయగలిగామన్నారు. ఇలాంటి అరుదైన వైద్య చికిత్సలు చేసేందుకు ఆధునిక వైద్య పరికరాలు అందుబాటులో ఉండడం వలన మెట్రోపాలిటన్ నగరాలకు ధీటుగా మెరుగైన వైద్యం నారాయణ హాస్పిటల్ లో లభిస్తుందని తెలిపారు.

మెడికల్ అడ్మినిస్ట్రేటర్ డా॥ వై.వి.ప్రభాకర్ గారు మాట్లాడుతూ సుమారు 2 లక్షల వరకు ఖర్చు అయ్యే ఈ చికిత్సను డా॥ ఎన్టీఆర్ వైద్య సేవా పథకం ద్వారా పూర్తిగా ఉచితంగా చేయడం జరిగిందని తెలిపారు. పేదవారికి కూడా మెరుగైన వైద్యసేవలు అందించాలనే లక్ష్యంతో యాజమాన్యం తమకు పూర్తి సహకారం అందిస్తుందని, ప్రత్యేక ధన్యవాదములను తెలిపారు.

డా॥ ఎన్టీఆర్ వైద్య సేవా పథకం జిల్లా కో-ఆర్డినేటర్ డా॥ సి. దయాకర్ గారు మాట్లాడుతూ అరుదైన చికిత్సను విజయవంతం



చేసిన కార్డియాలజి వైద్య బృందాన్ని అభినందిస్తూ చిన్నపిల్లల గుండె వ్యాధుల చికిత్సకు నారాయణ హాస్పిటల్‌లో ప్రత్యేక వైద్య బృందాన్ని అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా నారాయణ హాస్పిటల్ యాజమాన్యానికి ఆయన ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు. ఈ గుండె వైద్య చికిత్స డా॥ ఎన్టీఆర్ వైద్య సేవా పథకంలో చేయడం ద్వారా తల్లిదండ్రులకు ఆర్థికభారం తప్పడం తోపాటు బిడ్డ సంపూర్ణ ఆరోగ్యవంతురాలు అయ్యిందన్నారు.

నారాయణ హాస్పిటల్ గుండె వ్యాధుల విభాగంలో భారతదేశంలో అధునాతన FD-20 క్లారిటి క్యాథలాబ్ అందుబాటులో ఉండడం మరియు చిన్నపిల్లల గుండె వ్యాధులకు ప్రత్యేక గుండె వ్యాధుల చికిత్సా నిపుణులు మరియు గుండె వ్యాధుల శస్త్రచికిత్సల నిపుణులు అందుబాటులో ఉండడం వలన ఇలాంటి క్లిష్టమైన చిన్నపిల్లల గుండె చికిత్సను విజయవంతంగా చేయడం జరిగిందన్నారు.

ఈ సందర్భంగా హాస్పిటల్ సీఈవో డా॥ ఎస్. సతీష్ కుమార్ గారు మాట్లాడుతూ ఒక సంవత్సరం వయస్సు కలిగి కేవలం 7 కేజీల బరువున్న పాపకు PBPV పద్ధతి ద్వారా చికిత్స చేసి దానిని విజయవంతం చేయడం చాలా అరుదుగా జరుగుతుందని, ఈ పరిసర నాలుగు జిల్లాల్లో ఇంత వరకూ జరగలేదని, ఈ ఘనత సాధించిన నారాయణ హాస్పిటల్ కార్డియాలజి బృందానికి తోడు

ఈ సందర్భంగా కార్డియాలజి వైద్య బృందం డా॥ కె.వెంకట శివకృష్ణ, డా॥ లక్ష్మీశ్రీనివాస్, డా॥ రెడ్డిబాషా, కార్డియాక్ అనస్థిటిస్ట్ డా॥ హరీష్ గార్లను అభినందించారు.

ఈ కార్యక్రమంలో హాస్పిటల్ అడిషనల్ మెడికల్ సూపరింటెండెంట్ డా॥ బిజు రవీంద్రన్, మార్కెటింగ్ హెడ్ కె. సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## స్పందన...

# బ్రతుకు బాటకు మార్గం చూపిన డాక్టర్ గారు మీరు నాకు ప్రత్యేకం



నా పేరు బి.సుజాతమ్మ(35), మాది నెల్లూరు జిల్లా లోని కనిగిరి, నాకు అకస్మాత్తుగా తీవ్రమైన కడుపునొప్పి రావడంతో స్థానికంగా ఉన్న హాస్పిటల్‌లో చూపించుకున్నాను. వారు పరీక్షలు చేసి ఒంగోలు లోని ఒక ప్రైవేటు హాస్పిటల్‌కు వెళ్లమని సలహా ఇచ్చారు. వెంటనే మేము ఒంగోలు లోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి వెళ్లాము, అక్కడి వైద్యులు పరీక్షించి కడుపులో పెద్ద గడ్డ ఉన్నదని, మెరుగైన చికిత్స కొరకు చెన్నై, లేదా హైదరాబాద్ కు వెళ్లమని, చికిత్స చాలా ఖర్చు తో కూడుకున్నదని తెలిపారు. ఈ విషయాన్ని మా బంధువులతో చర్చించగా వారు నారాయణ హాస్పిటల్‌కు వెళ్లమని సలహా ఇచ్చారు. వారి సలహా మేరకు మేము నారాయణ హాస్పిటల్ లోని కాన్పులు మరియు గర్భకోశ వ్యాధుల చికిత్సా విభాగంలోని డా॥ హైమావతి గారిని సంప్రదించాము.

గతంలో నాకు నాలుగుసార్లు సిజేరియన్ ఆపరేషన్ జరిగింది. అందులో ఒకరు చనిపోగా ప్రస్తుతానికి ముగ్గురు పిల్లలున్నారు. డాక్టరు గారు నన్ను హాస్పిటల్‌లో అడ్మిట్ చేసుకుని, పరీక్షలు నిర్వహించి, కడుపులో అతి పెద్ద గడ్డ (సుమారు 9నెలల గర్భవతి మాదిరిగా) ఉన్నట్లుగా తెలిపారు. ఆ గడ్డ అండాశయము నుంచి పెరిగినట్లుగా భావించారు (అల్ట్రాసౌండ్ స్కాన్ ద్వారా). గతంలో నాలుగు సార్లు సిజేరియన్ ఆపరేషన్లు జరిగి ఉండడం వలన లోపలి ప్రేగులు ఒకదానికి ఒకటి అతుక్కుని ఉండే అవకాశం ఉందని, అందువలన ఇది క్లిష్టమైన ఆపరేషన్ అని దీనిని ల్యాప్రోస్కోపి ద్వారా చేయవలసి ఉంటుందని మాకు తెలుపడంతో అందుకు మేము అంగీకరించాము. చిన్న కోతతో ల్యాప్రోస్కోపి ద్వారా ఇంత పెద్ద ఆపరేషన్ చేసి నాకు కడుపునొప్పి నుంచి విముక్తి కల్పించినందుకు డా॥ హైమావతి గారికి మరియు వారి బృందానికి, మాలాంటి పేద వారికి అందుబాటులో, అన్ని వసతులతో ఈ ప్రాంతంలో ఇంత మంచి హాస్పిటల్‌ను అందుబాటులో ఉంచిన నారాయణ హాస్పిటల్ యాజమాన్యానికి, డా॥ ఎన్టీఆర్ వైద్య సేవా ట్రస్టు వారికి నా ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను.

**ల్యాప్రోస్కోపి ద్వారా ఆపరేషన్ :** సాధారణంగా ల్యాప్ పరికరం కెమెరాను పంపే ప్రదేశం (బొడ్డుకి కొంచెం పై భాగం) ను ఈ గడ్డ ఆక్రమించి ఉన్నందున, ఎడమవైపు పక్కటెముకల క్రింది భాగంలో నుంచి కెమెరాను లోపలకి పంపి చూడగా, లోపలి భాగమంతా దట్టంగా అల్లుకునిపోయి ఉండడం వలన గడ్డ ఎక్కడ నుంచి పెరిగిందో గుర్తించేందుకు కూడా కష్టమైనదని, తర్వాత పొట్టకు ఒక వైపు చిన్నపాటి కోతతో వేరొక పరికరాన్ని పంపించి, ఆ దట్టమైన అల్లికలను నెమ్మదిగా తొలగించిన తర్వాతనే గడ్డ కనిపించిందని, గడ్డను తొలగించేందుకు వీలు కానంత పెద్దదిగా ఉన్నందున దాని పరిమాణం



తగ్గించే ప్రయత్నంలో గడ్డకు వివిధ ప్రదేశములలో రంధ్రములు చేసి సుమారుగా నాలుగు లీటర్ల ద్రవాన్ని బయటకు తీసిన తర్వాతనే, కుడివైపు అండాశయం నుంచి ఆ గడ్డ పెరిగినట్లుగా గుర్తించి దానిని గర్భసంచి నుంచి వేరుచేసి తొలగించడమైనదని, క్లిష్టమైన ఈ శస్త్రచికిత్సను ల్యాప్రోస్కోపి ద్వారానే విజయవంతంగా చేయడమైనదని, ఇటువంటి శస్త్రచికిత్స చాలా ఖర్చుతో కూడుకున్నదని, దీనిని డా॥ ఎన్టీఆర్ వైద్య సేవాపథకం ద్వారా పూర్తిగా ఉచితంగా చేయడం జరిగిందని, అత్యాధునిక పరికరాలు, సదుపాయాలు అందుబాటులో ఉన్నందునే ఇలాంటి క్లిష్టమైన శస్త్రచికిత్సలను విజయవంతంగా చేయగల్గుతున్నామని డా॥ కలికి హైమావతి గారు. తెలిపారు.

# దేహం కలగూర గంపే... లోపం గుర్తిస్తే దేహం పదిలమే

## ప్రశ్న - సమాధానం

ప్ర : శరీరంలో కాల్షియం లోపం వలన వచ్చే సమస్యలు ఏమిటి ?

జ : కాల్షియం లోపం కారణంగా సమస్యలు ఎదుర్కొనే వారిని మనం చాలా మందిని చూస్తూ ఉంటాం. ఎముకల బలహీనత, ఆస్టియోఫోరోసిస్ ముఖ్యమైనది. చిన్నపిల్లల్లో కనిపించే జాయింట్ పెయిన్స్, మహిళల్లో కనిపించే కీళ్లనొప్పులు, 40 దాటిన వారిలో తరచు కనిపించే ఎముకలు, కండరాల నొప్పులకు కాల్షియం లోపమే కారణం అంటున్నారు నిపుణులు. ఎముకలు




క్షీణించడానికి కూడా ప్రధాన కారణం కాల్షియం లోపమే. అందుకే 40 ఏళ్లు దాటిన మహిళలు నిపుణులు సూచన మేరకు కాల్షియం మాత్రలు తీసుకుంటే భవిష్యత్తులో ఎలాంటి సమస్యలూ తలెత్తవు. నిజానికి మనం నిత్య జీవితంలో తీసుకునే ఆహార పదార్థాల్లో కాల్షియం పుష్కలంగా ఉండే పదార్థాలు అనేకం. చిన్నతనం నుంచీ తినే తిండిలో ఆ ఆహారపదార్థాలను తీసుకోగలిగితే ఎటువంటి సమస్యలు లేకుండా చూసుకోవచ్చు.

ప్ర : డెంగ్యూ జ్వరం లక్షణాలు ఎలా ఉంటాయి ?


జ : ఉన్నట్టుండి జ్వరం ఉధృతంగా వచ్చుట, తలనొప్పి అధికంగా ఉండుట, ఎక్కువగా నొసటిపై తలనొప్పి కలుగుట, కంటి లోపల నొప్పి వచ్చి కంటి కదలికలు తగ్గించుట, కన్ను కదిలినప్పుడు నొప్పి ఎక్కువ అగుట, కండరాలు, కీళ్లు, నొప్పి కలగడం, వాంతి అగునట్లు భ్రాంతి కలుగుట, నోరు తడి ఆరిపోతూ, ఎక్కువగా దాహం ఉంటుంది, శరీరం మీద ఎర్రటి మచ్చలు వచ్చే అవకాశం కూడా ఉంటుంది. ఈ లక్షణాలు కలిగి ఉన్నచో వెంటనే




మీ సమీపములో గల ఆసుపత్రినందు చూపించుకుని వ్యాధి నివారణ కొరకు చికిత్స పొందగలరు. ఈ వ్యాధికి ప్రత్యేకమైన చికిత్స అంటూ ఏదీ లేదు. కావున ప్రజలు వెంటనే స్పందించి జ్వర తీవ్రతను గుర్తించి పై తెలిపిన లక్షణాల నివారణ కొరకు వెంటనే తగిన చికిత్స పొందగలరు.

ప్ర : తలనొప్పి ఎన్ని రకాలు. అవి ఏమిటో వివరిస్తారా?

జ : తలనొప్పిని సాధారణంగా ఐదు రకాలుగా చెప్పుకోవచ్చు. అవి 1. టెన్షన్ తలనొప్పి, 2. క్లస్టర్ తలనొప్పి, 3. సైనస్ తలనొప్పి, 4. మైగ్రేన్ తలనొప్పి, 5. సైకోటిక్ తలనొప్పి.



**1. టెన్షన్ తలనొప్పి :** స్త్రీ, పురుషులిద్దరికీ ఏ వయస్సులోని వారైనా కలగవచ్చు. తలచుట్టూ లేదా తలపైన వెర్టెక్స్ భాగంలో నొక్కుతున్నట్లు నొప్పి ఉంటుంది. తలచుట్టూ ఏదో గట్టిగా కట్టిన భావన కలుగుతుంది. ఒత్తిడి సమయంలో తలనొప్పి ఎక్కువ అవుతుంది. సాయంత్రం లేదా రాత్రి సమయంలో అధికమవుతుంది. తలలో కంతులున్నాయోమోననే భయం నొప్పిని అధికం చేస్తుంది. ఇతర ఆందోళనా లక్షణాలు కనిపిస్తాయి. తల, మెడ భాగంలో ఉన్న కండరాలు బిగుసుకుపోవడం (స్పాజిమ్) ఈనొప్పికి కారణమని భావిస్తారు.

**2. క్లస్టర్ తలనొప్పి :** ఇది 30-50 సంవత్సరాల వయస్కుల్లో ముఖ్యంగా పురుషుల్లో అధికంగా కనిపిస్తుంది. తలనొప్పి 30 నిమిషాల నుంచి రెండు గంటలపాటు ఉంటుంది. రాత్రిపూట అధికంగా ఉంటుంది, కంటి లోపలా, కంటి చుట్టూ తీవ్రమైన నొప్పి ఉంటుంది. కన్ను ఎరుపుగా మారి నీరు కారుతుంది. ముక్కు కూడా మూసుకుపోయి నీరు కారుతుంది. మద్యం తీసుకునే వారిలో ఈ సమస్య కలిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. ఈ తలనొప్పి వరుసగా 6 నుంచి 12 వారాలు కలుగుతుంది. ప్రతి యేటా ఒకే సమయంలో వస్తుంది. కనురెప్ప తెరవడం కష్టమౌతుంది.

**3. సైనస్ తలనొప్పి :** సైనస్ తలనొప్పులు సంక్రమణం(అంటువ్యాధి) లేదా సహించకపోవడం (ఎలర్జీ) వల్ల కలుగుతాయి. జలుబు లేదా ఫ్లూ జ్వరము తరువాత ముక్కు ఎముకలకు ఎగువన, దగువన ఉండే గాలి కుహరాలు సైనస్ మార్గాలు మంటకు గురికావడం వలన సైనస్ తలనొప్పి కలుగుతుంది. ఈ సైనస్ చిక్కబడటం లేదా క్రిమిపూరితం అయినా తలకు నొప్పి కలిగించే కారణమవుతుంది. ఈ నొప్పి తీవ్రంగా కొనసాగుతూ ఉంటుంది, ఉదయాన్నే మొదలవుతుంది మరియు ముందుకు వంగితే మరింత దారుణంగా మారుతుంది. చెక్కిళ్ల మీద మరియు నుదుట పై, కళ్లచుట్టూ నొప్పి మరియు ఒత్తిడి, పై పళ్లు నొప్పిగా ఉన్న భావన, జ్వరము మరియు వణుకు, ముఖం వాయడం వంటివి ఈ సైనస్ తలనొప్పి సాధారణ లక్షణాలు గా చెప్పవచ్చు.



డా॥ దొరసానమ్మ
అసిస్టెంట్ ప్రొఫెసర్
జనరల్ మెడిసిన్ విభాగం

**4. మైగ్రేన్ తలనొప్పి :** తరచూ వచ్చే ఒక రకమైన తలనొప్పిని మైగ్రేన్ అని అంటారు. పార్శ్వ తలనొప్పి (మైగ్రేన్) ఇతర తల నొప్పులకు భిన్నంగా ఉంటుంది. మైగ్రేన్ లక్షణాలు మనిషికి, మనిషికి వేరు వేరు విధాలుగా ఉంటాయి. ఇది నరాల వ్యవస్థకు సంబంధించిన సాధారణమైన జబ్బు. మైగ్రేన్ లక్షణాలు సాధారణంగా ఉదయం నిద్ర నుంచి మేల్కొన్నప్పుడు వస్తుంటాయి. తేలికపాటి తలనొప్పితో ప్రారంభమై తీవ్రమైన తలనొప్పి వస్తుంది. కొందరిలో వాంతి వస్తున్నట్లుగాను, మరికొందరిలో వాంతులతో కూడిన తలనొప్పి ఉంటుంది. అధిక వెలుతురును, శబ్ధాలను భరించలేరు.

**5. సైకోటిక్ తలనొప్పి :** మధ్య వయస్కుల్లో స్త్రీ, పురుషులకు సమానంగా కలుగుతుంది. నొప్పి ఒక స్థలంలో ఉందని చెబుతారు, ఏదో నొక్కుతున్న, లేదా బరువు పెట్టిన భావన ఉంటుంది. అన్ని సమయాల్లోనూ తలనొప్పి ఉంటుంది. ఏ పనీ చేయనివ్వదు. నొప్పి తగ్గడమంటూ ఉండదని బాధితులు చెబుతారు. నిద్రలేమి, తరచుగా ఏడవడం, బరువు తగ్గడం, ఏకాగ్రత కుదరకపోవడం వంటి లక్షణాలు ఉంటాయి. వాస్తవానికి వీరికి సైకోసిస్ ఉండదు. రోగి తన నొప్పిని ఒక వేలితో చూపిస్తాడు. తలలో గడ్డ తగులుతున్నదని, క్రిములు తిరుగుతున్నాయని చెబుతారు. వీరికి అక్కడ ఏమీ లేదని చెప్పినా ధైర్యం కలగదు. వీరు తమకు స్కానింగ్ వంటి పరీక్షలు చేయాలని వైద్యులపై ఒత్తిడి తెస్తారు. పరీక్షల్లో ఏమీ తేలకున్నా వీరికి నమ్మకం ఉండదు.

## విజ్ఞతకు దక్కిన గౌరవం



ప్రపంచంలో ఉన్న అత్యంత నిష్ణాతులైన డాక్టర్లను వారి యొక్క బోధన, పేషంట్ కేర్, అకడమిక్ & రీసెర్చ్ అంశాలను ఆధారంగా చేసుకుని డాక్టరు యొక్క నైపుణ్యాన్ని గుర్తించి ప్రపంచ వ్యాప్తంగా ఎంపిక చేసుకుని ప్రధానం చేసే ప్రతిష్టాత్మక డిగ్రీని ప్రఖ్యాతి గాంచిన గ్లాస్గో యూనివర్శిటీ, స్కాట్లాండ్ వారు నారాయణ హాస్పిటల్ న్యూరాలజి విభాగాధిపతి డా॥ ఎన్.ఎస్. సంపత్ కుమార్ గారికి, మరియు ఎమర్జెన్సీ & ఐసీయూ ఇన్‌ఛార్జి డా॥ కె. రఘు గార్లకు అందించారు. ఈ డిగ్రీ పొందడం వలన ప్రపంచ నలుమూలల ప్రాముఖ్యత మరియు గుర్తింపు లభిస్తుంది. ఈ సందర్భంగా వారిని నారాయణ వైద్య విద్యాసంస్థల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పునీత్ గారు, మేనేజింగ్ డైరెక్టర్ సింధూర గారు, కో-ఆర్డినేటర్ డా॥ విజయ్ కుమార్ గారు, మెడికల్ కళాశాల డీన్ డా॥ సూర్యప్రకాష్ గారు, సి.ఇ.ఒ. సతీష్ గారు మరియు సిబ్బంది అభినందించారు.

ప్రతివారం మీ డాక్టర్ ACT సిటీ ఛానల్‌లో



## హలో.. డాక్టర్ గారు నమస్తే

ఆరోగ్యంపై అవగాహన పెంచేందుకు, జబ్బుల పట్ల ప్రజలకున్న సందేహాలను, అపోహాలను నివృత్తి చేసేందుకు నారాయణ హాస్పిటల్ వారు నిర్వహిస్తున్న మరో వినూత్న కార్యక్రమం ''ఈవారం మీ డాక్టర్'' ఈ కార్యక్రమం ప్రతి ఆదివారం సాయంత్రం 5 గంటలకు యాక్ట్ సిటీ ఛానల్ నందు ప్రసారమౌతుంది. ఇందులో వైద్యులు ప్రజలకు ఉన్న సందేహాలను తక్షణం నివృత్తి చేస్తారు. ఆ వివరాలు మీ కోసం..



| | |
|---|---|
| తేది 30-12-2018 | |
| డా॥ విజయసారథి | ఎండోక్రైనాలజీ విభాగం |
| తేది 6-1-2019 | |
| డా॥ సంపత్ కుమార్ | న్యూరాలజీ విభాగం |
| తేది 20-1-2019 | |
| డా॥ హర్ష | మెడికల్ గ్యాస్ట్రోఎంట్రాలజీ విభాగం |

# వైద్య ఆచార్య



| | | |
|---|---|---|
| పేరు | : | డా॥ జి. విద్యాసాగర్ |
| స్వస్థలం | : | నెల్లూరు |
| ఎంబీబీఎస్ | : | శ్రీవెంకటేశ్వర మెడికల్ కాలేజి, తిరుపతి (1986-92) |
| ఎం.ఎస్. | : | కర్నూల్ మెడికల్ కాలేజ్, కర్నూలు (1995-98) |
| ఎం.సి.హెచ్. | : | ఉస్మానియా మెడికల్ కాలేజ్, హైదరాబాద్ (2003-06) |
| అనుభవం | : | న్యూరోసర్జరీ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా, అసోసియేట్ ప్రొఫెసర్‌గా, ప్రొఫెసర్‌గా మొత్తం 12 సం॥లు |
| ప్రస్తుతం | : | నారాయణ హాస్పిటల్ లోని న్యూరోసర్జరీ విభాగంలో ప్రొఫెసర్. |
| ఆసక్తి | : | ఎండోస్కోపిక్ న్యూరోసర్జరీ. |
| ప్రచురణ | : | నాలుగు అంతర్జాతీయ జర్నల్స్‌లో పత్రాలు ప్రచురణ |
| ప్రసంగం | : | పలు జాతీయ, అంతర్జాతీయ సదస్సులలో వక్తగా. |
| అవార్డు | : | కార్ల్-స్టార్జ్ (జర్మని) ఫెలో ఇన్ న్యూరోసర్జరీ. డా॥ ఎన్టీఆర్ యూనివర్శిటి వారి చే బంగారు పతక బహుకరణ (బెస్ట్ అవుట్ గోయింగ్-2006) |
| సభ్యత్వం | : | APNSA (Andhra Pradesh Neuro Scientists Association)<br>NSI (Neurological Society of India)<br>IMA (Indian Medical Association) |

# కొత్త బలగం...!

వివిధ ప్రాంతాలనుండి పలు ఆరోగ్య సమస్యలతో వచ్చు వ్యాధి గ్రస్తులకు వైద్య చికిత్సలందించి ఆరోగ్యంగా జీవించేలా... మానసికంగా ఎదిగేలా సంసిద్ధం చేసే నిపుణులైన వైద్య బృందం నారాయణ సొంతం. అదే సంకల్పబలంతో మరెన్నో పరిపుష్టమైన వైద్యసేవలు అందించేందుకు ఆరోగ్యవంతులుగా నిపిపేందుకు విచ్చేసిన వైద్య నిపుణులకు శుభాకాంక్షలు..




**డా॥ జి. సంఘమిత్ర**
అసిస్టెంట్ ప్రొఫెసర్
న్యూరాలజి విభాగం



**డా॥ ఎస్. యుగంధర్**
సీనియర్ రెసిడెంట్
రేడియాలజి విభాగం



**డా॥ జి. మాధవి**
సీనియర్ రెసిడెంట్
మానసిక వ్యాధుల చికిత్సా విభాగం



**డా॥ పి. మనోజ్ రాజు**
సీనియర్ రెసిడెంట్
అనస్థీషియా విభాగం


## NAC వారిచే ప్రతిష్ఠాత్మక గుర్తింపు పొందిన హాస్పిటల్



దేశంలోనే ప్రఖ్యాతి గాంచిన ప్రఖ్యాతి ఇన్సూరెన్స్ క్యాష్‌లెస్ ఇన్సూరెన్స్ సదుపాయాలు

NABL వారి ప్రమాణాలు పాటిస్తూ వారి ఆమోదం పొందిన లాబొరేటరీలు

## నారాయణ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్
చింతారెడ్డిపాలెం, నెల్లూరు

పడకలు : 1,440
ప్రత్యేక విభాగాలు : 25
ఇంటెన్సివ్‌కేర్ పడకలు : 200
ఆపరేషన్ థియేటర్లు : 23
బ్లడ్ బ్యాంకు, 24 గంటల ఎమర్జెన్సీ, ఐసీయూ ఆన్ వీల్స్ అంబులెన్స్, స్పెషల్, డీలక్స్ రూములు

### హాస్పిటల్‌లోని విభాగాలు

ఆదునిక పద్ధతిలో, అనుభవజ్ఞులైన వైద్యులు, వివిధ విభాగాలలో పలు సమస్యలకు అంకితభావంతో అందించే నర్సింగ్ సేవలు... ఇవే వ్యాధిగ్రస్తుని సత్వరం కోలుకునేలా చేస్తున్నాయి... నారాయణ హాస్పిటల్‌ను అభివృద్ధి పథంలో నడిపిస్తున్నాయి...

### సూపర్ స్పెషాలిటీ విభాగాలు

- గుండె సంబంధిత వ్యాధులు
- గుండె శస్త్రచికిత్సలు
- మెదడు నరాల చికిత్సలు
- మెదడు, వెన్నుముక శస్త్రచికిత్సలు
- కిడ్నీ వ్యాధులు
- మూత్రనాళాలు, మూత్రకోశ శస్త్రచికిత్స
- ఎండో క్రైనాలజి
- ఉదరకోశ వ్యాధులు
- ఉదరకోశ శస్త్రచికిత్సలు
- ప్లాస్టిక్ సర్జరి
- నియోనెటాలజి

### స్పెషాలిటీ విభాగాలు

- సాధారణ వ్యాధులు
- శస్త్ర చికిత్సలు
- కీళ్ళు, ఎముకల చికిత్స
- అత్యవసర చికిత్స
- కాన్పులు మరియు గర్భకోశవ్యాధులు
- చిన్నపిల్లల వ్యాధులు
- కంటి వ్యాధులు
- శ్వాసకోశవ్యాధులు
- చెవి, ముక్కు, గొంతు వ్యాధులు
- చర్మవ్యాధులు
- మానసిక వ్యాధులు
- దంత వ్యాధులు
- రేడియాలజి
- అనస్థీషియా

### సంప్రదించవలసిన అధికారులు

డా॥ జి. సుబ్రహ్మణ్యం (డైరెక్టర్)
డా॥ ఎస్. విజయ్ కుమార్ (కో-ఆర్డినేటర్)
డా॥ ఎస్. సతీష్ కుమార్ (సి.ఇ.ఒ / ఇన్‌చార్జి మెడికల్ సూపరింటెండెంట్)
డా॥ బిజు రవీంద్రన్ (అడిషినల్ మెడికల్ సూపరింటెండెంట్)
డా॥ డి. రామ మోహన్ (అడిషనల్ మెడికల్ సూపరింటెండెంట్)
సి.హెచ్. భాస్కర్ రెడ్డి (ఎ.జి.ఎం)